| | |
|---|---|
| వినుమీ సంసారం బను<br>వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే<br>దనఁ బొందెడు వానికి వి (1.131)<br>ష్ణుని గుణవర్ణనము తెప్ప సుమ్ము మునీంద్రా | నిగమములు వేయుఁ జదివిన<br>సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్<br>సుగమంబు భాగవతమను (1.61)<br>నిగమంబుఁ బఠింప ముక్తి నివసనము బుధా |

# పోతన భాగవతం

## పద్యం 12

ధీరులు నిరపేక్షులు నా
త్మారాములునైన మునులు హరిభజనము ని
ష్కారణము చేయుచుందురు
నారాయణుఁ డట్టివాఁడు నవ్య చరిత్రా!

(1.138)

(ఖాళీలో/వెనుక పద్యమును మరల వ్రాయుము/Use space to write padyam again)

భక్తి గలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన కామలోభాదులకు వశంబుగాక చిత్తంబు సత్త్వగుణంబునఁ బ్రసన్నంబగుఁ బ్రసన్న మనస్కుండైన ముక్త సంగుండగు ముక్త సంగుండైన నీశ్వర తత్త్వజ్ఞానంబు సిద్ధించు (1.58)

ధనము వీథిఁబడిన దైవవశంబున, నుండుఁ బోవు మూలనున్ననైన, నడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు (7.49) నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యము... (1.249)

ఎఱుక గలవాఁడు హరిసేవకుం బ్రయత్నంబు సేయందగుఁ; గాలక్రమంబున సుఖ దుఃఖంబులు ప్రాప్తంబు లయినను హరిసేవ విడువం దగదు; (1.101) పరులెవ్వరు? దా మెవ్వరు?... (7.69)

## పదములు

(పద్యమునుండి కొన్ని ముఖ్యమైన/కష్టమైన పదములను వ్రాయుము.
*Write in the box important/difficult words from padyam.*)

## సాధన

సోమ (Mon)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|

మంగళ (Tue)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|

బుధ (Wed)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|

గురు (Thu)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|

శుక్ర (Fri)

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
|---|---|---|---|---|---|---|---|---|---|

(సాధన చేసిన ప్రతిసారి గుర్తు పెట్టుము. *Tick every time you practice.*)

విశ్వజన్మస్థితి విలయంబు లెవ్వనివలన నేర్పడు.... అతనిఁ గోరి చింతించెద (1.34) పలికెడిది భాగవతమఁట, పలికించెడి వాడు... (1.18)